
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం గురువారం 30.01.2025

WANTED విలేఖరులు కావలెను




'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకి మధ్య సమాచార వారధిగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పాఠకుల దిక్సూచిగా 'కలంజ్యోతి' పాఠకుల మన్ననలను పొందుతున్నది. మరింత నాణ్యమైన వార్త సమాచారాన్ని, వార్త ప్రపంచాన్ని విస్తరించడానికి ప్రజలకు అందించాలనే సంకల్పంతో నియోజకవర్గ, మండలాల వారీగా కంట్రీబ్యూటర్లు నియమించుకోవాలని భావిస్తున్నాము.

సెల్ : 9494 009 003




## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో
# బీజేఎల్పీ నేత ఏలేటి

ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. ఇందులో భాగంగా ఆయా పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ పక్షాన ప్రచారం చేసేందుకు తెలంగాణ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ముఖ్య నాయకులతో సమావేశంలో పాల్గొని ఎన్నికల పోలింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మ-పురి అరవింద్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

– కలంజ్యోతి, నిర్మల్

# ఏసీబీ వలలో పశువైద్యాధికారి



కలంజ్యోతి, నిర్మల్: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ పశువైద్యశాల అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ రాథోడ్ రమేశ్ లంచం తీసుకుంటూ బుధవారం ఏసీబీకి పట్టుబడ్డాడు. ఇదే వైద్యశాలలో ఆయనతోపాటు పనిచేసిన ఉద్యోగి బదిలీపై నార్నూర్ మండలానికి వెళ్లాడు. కాగా రెండు నెలలకు సంబంధించిన డ్యూటీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.30 వేలు డిమాండ్ చేశాడు. రూ.15 వేలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. లంచం ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తానని చెప్పడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రూ.15 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# ఇస్రోకి వందనం
## వందో ప్రయోగం సక్సెస్

- ఎన్‌వీఎస్– 02 విజయవంతం
- ఇకపై భారత నావిగేషన్ వ్యవస్థకు విస్తృత సేవలు
- ఇస్రో చైర్మన్ నారాయణన్ హర్షం
- ప్రధాని మోదీ అభినందనలు



శ్రీహరికోట : ఇస్రో చరిత్రాత్మక వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని షార్ నుంచి జీఎస్ఎల్‌వీ -ఎఫ్15 రాకెట్‌ను ప్రయోగించారు. ఈ రాకెట్.. ఎన్‌వీఎస్–02 ఉపగ్రహాన్ని తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. ఈ ఉపగ్రహం.. ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250కిలోలు.

ఇది కొత్తతరం నావిగేషన్ ఉపగ్రహాల్లో రెండోది. భౌగోళిక, వైమానిక, సముద్ర నేవిగేషన్ సేవల కోసం ఈ ఉపగ్రహ ప్రయోగం ఉపయోగపడనుంది. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లోకేషన్ ఆధారిత సేవలందించనుంది. కాగా, శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం ఉదయం 6.30 గంటలకు ప్రయోగించిన ఎన్‌వీఎస్–02 నావిగేషన్ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. జీఎస్ ఎల్‌వీఎఫ్ –15 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపించారు. ప్రయోగం విజయవంతం అవడం పట్ల ఇస్రో చైర్మన్ నారాయణన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక విజయమన్నారు. ఈ మైలురాయిని చేరుకునేందుకు 46ఏళ్లు పట్టిందన్నారు. ఇక భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉండబోతుందని తెలిపారు. రెండేళ్లలో తమిళనాడులోని కులేఖరపట్టినం అంతరిక్ష నౌక లాంచ్ ప్యాడ్ కూడా సిద్ధమవుతుందని ప్రకటించారు. ఈ అంతరిక్ష కేంద్రం ద్వారా సూక్ష్మ, నానో ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రయోగిస్తామన్నారు.

**భారత నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం..**

జీఎస్ఎల్‌వీ (జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికిల్)కు ఇది 17వ మిషన్ కాగా, స్వదేశీ క్రయోజనిక్ దశ ఇంజిన్ ను ఉపయోగించి విజయం సాధించడం 11వసారి. ఎన్‌వీఎస్ ఉపగ్రహం 1,500 కిలో మీటర్లు విస్తరించి ఉన్న ప్రాంతాలలోని వివరాలను సేకరిస్తుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఎన్వీఎస్-02 ఉపగ్రహం భారతీయ ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ (నావిక్) విస్తరణలో కీలక పాత్ర పోషించనుంది. దీని మొత్తం బరువు 2,250 కిలోలు, పదేళ్లపాటు సేవలు అందించనుంది. ఉపగ్రహం జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ కక్ష్యలో విజయవంతంగా ప్రవేశించడంతో భారత నావిగేషన్ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది.

### ప్రధాని మోదీ అభినందనలు

ఎన్వీఎస్ 02 విజయవంతం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. విజయం చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు. ఇస్రో ఆకాశమే హద్దుగా విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ మరిన్ని ప్రయోగాల్లో విజయం సాధించాలన్నారు. విక్రమ్ సారాభాయ్, సతీష్ ధావన్ ల కృషి, ప్రయాణం అద్భుతమైన ఫలితాలను సాధిస్తుండడం సంతోషకరమన్నారు.




టీఎస్‌జేయూ జనగామ

# జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్
- ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్
- కోశాధికారిగా కొన్నె ఉపేందర్

**కలంజ్యోతి, జనగామ :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జేయూ) జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఎస్.ఎస్.ఎన్ గార్డెన్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎం.శివకుమార్, గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నె ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేశ్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల అంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జి.ప్రవీణ్ కుమార్, పి.రాజు, పన్నీరు గోవర్ధన్, కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తీక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్లా రవీందర్, ఎండీ.అఫ్రోజ్, రమేశ్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్, గుండా రాజు, బాలు ఎన్నికయ్యారు.



# గద్దర్‌పై కాంగ్రెస్ కపట ప్రేమ

### బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్

**కలంజ్యోతి, నర్సంపేట :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 అబద్ధాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ కృషి చేస్తే దానికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నా రన్నారు. పుట్టినప్పటి నుండి చచ్చేవరకు ఓటు వేయని వ్యక్తి అలాగే ప్రజాస్వా మ్యంతో నడిచే దేశంలో ఉంటూ ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి గద్దర్ కు పద్మశ్రీ ఇవ్వబోమని తెలియజేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటన్నారు. గద్దర్ మీద ఉన్న 35 కేసులు కాంగ్రెస్ పార్టీ పెట్టినవే అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమార్థ పాలనకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీ నర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పూనమల్ల పృథ్వీరాజ్, నాయకులు రవీందర్ సింగ్, నర్సంపేట నియోజకవర్గం యువమోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్,పా తదితరులు పాల్గొన్నారు.

# నర్సారెడ్డి సేవలు మరువలేనివి

### నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

**కలంజ్యోతి, నిర్మల్ :** కాంగ్రెస్ పార్టీకి నర్సారెడ్డి చేసిన సేవలు వెలకట్టి లేనివని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, మాజీ మంత్రి దివంగత పొద్దుటూరి నర్సారెడ్డి ప్రథమ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షులుగా, మంత్రిగా ప్రజలకు ఎంతో సేవచేసారని, నిర్మల్ నియోజకవర్గం ప్రజలు ముద్దుగా నరసన్న బాపు అని పిలిచేవారని గుర్తు చేశారు. ఆయన హయాంలో స్వర్ణ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని అన్నారు. తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహనీయుడని కొనియాడారు. మన మధ్య నరసారెడ్డి బాపు లేకున్నప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాదీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ ఆలీ, పీసీసీ అధ్యక్షులు సాద సుదర్శన్, చించోలి మాజీ సర్పంచ్ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు సమరసింహ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య, నిర్మల్ రూరల్ పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, నర్సాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, పోశెట్టి, మాజీ మార్కెట్ చైర్మన్ లు రాజ్ మహమ్మద్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసిలు సునీత మారుతి మార్కెట్ డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నర్సరెడ్డి ,సాక్పెల్లి సురేందర్ ,పోత రెడ్డి, కొండ్రు రాంరెడ్డి, కొట్టే శేఖర్, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మ సాయన్న, మహేందర్, కొంతం గణేష్, గాజుల రవి కుమార్, తేజు నాయక్, అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణాలు కాపాడడం కీలకం

### జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్

### సీపీఆర్‌పై పోలీస్ సిబ్బందికి శిక్షణ

**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జరిగిన కార్య క్రమంలో రహదారులకు అనుకోని ఉన్న దుకా ణాలు/హోటల్‌లు/పంక్చర్ షాప్/పెట్రోల్ పంపు లు నడిపే ఫస్ట్ రెస్పాండర్స్ కు సీపీఆర్ , ఫస్ట్ ఎయిడ్ శిక్షణ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ... ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడడంలో సీపీ ఆర్ , ఫస్ట్ ఎయిడ్ కిట్స్ చాలా కీలకమని కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ఉపయోగించి ప్రాణాలు కాపాడే విధంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తు న్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవ ర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రధాన రహ దారులకు అనుకోని ఉన్న దుకాణాలు/హోటల్‌లు/ పంక్చర్ షాప్/పెట్రోల్ పంపులు నడిపే వారికి సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ కిట్ శిక్షణ ఇస్తున్నామని అంతే కాకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుదని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డియం హెచ్వో శ్రీనివాస్, ఐయంఏ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, ఇన్స్పెక్టర్లు రఫీక్ ఖాన్, ఎస్.ఐలు ఫస్ట్ రెస్పాండర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




కలంజ్యోతి

3

గురువారం 30.01.2025 Local News

# భద్రతా నియమాలను పాటిస్తేనే క్షేమం

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటిస్తే మనం, ఎదుటి వాళ్ళు కూడా క్షేమంగా ఉంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియం నుంచి శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) వరకు వాహనాలతో ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఎన్టీఆర్ మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రవాణా శాఖ అధికారులు కలెక్టర్ కు పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నియంత్రణ చర్యలను చేపట్టి, వీటిలో 23 ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 'గిఫ్ట్ ఎ హెల్మెట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు వేడుకలు, పండుగలలో బహుమతులు, మిఠాయిలకు బదులుగా సోదరులకు హెల్మెట్లను బహుమతిగా ఇవ్వాలి అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి కలెక్టర్, ఇతర అధికారులు కలిసి హెల్మెట్లను అందజేశారు. జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి జానకి షర్మిళ, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలి, ఆటో యునియన్ అధ్యక్షులు మల్లేష్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు, ఎన్సీసీ విద్యార్థులు, డ్రైవర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను

# జయప్రదం చేయండి

## పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు మహేందర్

**కలంజ్యోతి, నిర్మల్ :** వచ్చే ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలంలో జరిగే పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్ కోరారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా విస్మరించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రూ 7500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. విద్యారంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :** మెదక్నిజామాబాద్ఆదిలాబాద్కరీంనగర్ నియోజకవర్గం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంసీసీ నిబంధనలను సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ, 27వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చ్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు జరుగుతాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని, ఉల్లంఘించినట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# పౌష్టికాహారం తీసుకోవాలి

## కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ

## అమీనాబాద్ మోడల్ స్కూల్లో అవగాహన సదస్సు

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** అమీనాబాద్ మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు ఐటీసీ ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అయోడిన్ లోపం రుగ్మతలు పౌష్టికాహారము ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలు అనేక రుగ్మతలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గర్భిణులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, చెన్నారావుపేట్ ఓఆర్ డబ్ల్యు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మెట్ పెల్లి పట్టణంలోని మినీ స్టేడియాన్ని గ్రౌండ్ ని క్షేత్రస్థాయిలో ఆర్డీవో శ్రీనివాస్ కలిసి పరిశీలించి స్టేడియం ఆవరణలోని ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ దశలోనే ఆగిపోయిన బిల్డింగ్ లను సందర్శించి ఆగిపోయిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో బిల్డింగ్ లో ఉన్న చెత్త వ్యర్థాలను పిచ్చి మొక్కలను శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మింగా సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# మానవత్వాన్ని చాటుకున్న డఫోడిల్స్ అధినేత

**కలంజ్యోతి, నర్సంపేట :** నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో చదువుతున్న అయాన్, అర్మన్ విద్యార్థుల తండ్రి జావిద్ కుటుంబానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ రూ.25 వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న జావిద్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మనస్సు చలించిపోయి ఆ కుటుంబానికి ఆర్థికంగా రూ.25వేలు అందించి బాసటగా నిలిచారు. కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రీటా, శశికళ, హెచ్ఆర్డీ విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలను

## ఆదర్శంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కుత్బుల్లాపూర్ మండలం, బాచుపల్లి మండల్, దుండిగల్ మండల్ విద్యాధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు, ఆయా పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలను సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎంఈవో జమిని కుమారి, బాచుపల్లి ఎంఈవో రామకృష్ణ, దుండిగల్ ఎంఈవో కృష్ణ, అసిస్టెంట్ ఎంఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సి.సువర్ణ

**కలంజ్యోతి, మంచిర్యాల :** రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సి. సువర్ణ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ లోని అరణ్య భవనంలో గల పి.సి.సి.ఎఫ్. కార్యాలయం నుండి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు, అటవీ అధికారులు అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



## బీఆర్ఎస్ నాయకులారా ఖబర్దార్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శివంపేటలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీఎస్సీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అభివృద్ధిని చూసి ఓర్వలేక చేస్తున్నటువంటి ఆరోపణలు సరియైనవి కావన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ నాయకులు చేయలేని పనులను కేవలం 14 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగయ్యే పోతుందని భయపడి వారి పార్టీ ఎమ్మెల్యే సునీత రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని చిల్లర మాటలు మాట్లాడుతూ ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పీసీసీఎస్సీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి నాయక్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, కమలయ్య, వెంకటేష్, కృష్ణ, బలవంతరెడ్డి, నాగభూషణం, ప్రభు, లింగంగౌడ్, మల్లేష్, రాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ, అంజనేయులు, యాదగిరి, మహ్మద్ షబ్బీర్, బొట్టు కృష్ణ, మణికంఠ గౌడ్, నిశాంత్ పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఉగ్ర కలకలం

- జక్రియా అనే వ్యక్తికి పాకిస్థాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తింపు
- చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్న నిందితుడు
- ఉగ్రవాదులతో సంబంధాలు కొనసాగిస్తున్నట్టు గుర్తించిన నిఘా వర్గాలు



**కలంజ్యోతి, వరంగల్ :**

వరంగల్ పై 'ఉగ్ర'నీడ పడింది. అక్కడ వెలుగు చూసిన ఉగ్రవాదులు కదలికలు కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన ఓ వ్యక్తికి పాక్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 25న వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాను చెన్నై ఎయిర్ పోర్ట్ లో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇతను గతకొద్దికాలంగా శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి పాక్ ఉగ్రవాదులతో సంబంధం ఉన్నట్లుగా అనుమానించిన పోలీసులు ఈ నెల 25న శ్రీలంకకు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు.

**జక్రియా స్వస్థలం పాకిస్థానే..**

జక్రియా అసలు స్వస్థలం పాకిస్తాన్.. 32 సంవత్సరాల క్రితం ఇండియాకు వచ్చి గుంటూరులో స్థిరపడ్డారు. 25 సంవత్సరాల క్రితం వరంగల్ కు వచ్చి జానిపీరీలో స్థిరపడ్డారు. వరంగల్ లో రాయల్ బావర్చి బిర్యానీ పాయింట్ ఏర్పాటు చేసి జీవనం కొనసాగిస్తున్నారు. జనవరి 25న ఖలీఫా ఎన్నిక కోసం శ్రీలంకకు వెళ్తున్న అతన్ని మద్రాస్ పోలీసులు అక్కడి ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని పోలీసుల ప్రత్యేక బృందం విచారిస్తున్నది. అతనికి ఉగ్రవాదులతో సంబంధం ఉందని భావిస్తున్న నిఘా వర్గాలు ఆ మేరకు విచారణ ముమ్మరం చేశారు. ఇదిలావుంటే వరంగల్ లో వెలుగుచూసిన ఉగ్రవాదుల కదలికలు, జక్రియా అరెస్ట్ తో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు అప్రమత్తమైన పోలీసులూ నిఘాను పటిష్టం చేశారు.

# చెరువు భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** చెరువు భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని, అధికారులు ఈ అంశం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. చెరువుల సంరక్షణ, ఇసుక, గంజాయి అక్రమ రవాణా నియంత్రణ, పోక్సో, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, మాదకద్రవ్యాల నియంత్రణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లోని పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని చెరువుల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెరువుల స్థితిగతులను పరిశీలిస్తూ వాటిని పరిరక్షించాలన్నారు. చెరువులు ఆక్రమణకు గురైనట్లు తెలిస్తే, వెంటనే ఆక్రమణలను తొలగించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు శాస్త్రీయంగా సరిహద్దులను గుర్తించి ఆక్రమణలకు గురికా కుండా రక్షణ చర్యలను చేపట్టాలన్నారు. జిల్లా లోని



అన్ని మున్సిపాలిటీలలో అనుమతులు లేని భవనాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అక్రమ లే అవుట్లను గుర్తించి, వాటి వివరాలను అందజేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో పట్టుబడిన ఇసుక అక్రమ రవాణా సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ సంబంధ అవసరాల కోసం పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ ల నుండి సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా టోకెన్లు పొందిన వారికి, భూగర్భ జల అధికారుల పరిమితుల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలని అనుమతించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన, అక్రమంగా ఇసుకను నిల్వ ఉంచిన జరిమానాలు విధించడం, లైసెన్సులను రద్దు చేయడం, ట్రాక్టర్లను, జెసిబిలను జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా మాదకద్రవ్యాలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆపరేషన్లపై ఆరా తీశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడీ రాథోడ్ సుదర్శన్, భూగర్భ జల శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస బాబు, రెవెన్యూ, పోలీస్, వైద్య, మున్సిపల్, భూగర్భజల, నీటిపారుదల, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.